ప్రజల మనిషి వనమాను గెలిపించాలి

'గడపగడపకు వనమా'లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

కొత్తగూడెం మున్సిపాలిటీలోని 16వ వార్డులో ప్రచారం చేస్తున్న మాజీ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 24 : 'మన ఇంటి పార్టీ బీఆర్ఎస్– మన ఇంటి మనిషి వనమా వెంకటేశ్వరరావు' అని, అధికారం ఉన్నాలేకున్నా ప్రజల మధ్యనే గత 40 సంవత్సరాలుగా ఉంటూ సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపే నాయకుడు వనమాను గెలిపించుకోవాలని మున్సిపల్ కౌన్సిలర్లు అన్నారు. శుక్రవారం వివిధ వార్డుల్లో నిర్వహించిన 'గడపగడపకు వనమా' కార్యక్రమంలో కౌన్సిలర్లు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికలప్పుడే అనేకమంది నాయకులు వచ్చి అభివృద్ధి చేస్తామని ప్రగల్భాలు పలుకుతారని వారి మాటలు నమ్మవద్దని ప్రజలకు సూచించారు. రాష్ట్రంలోనే సీనియర్ శాసనసభ్యుడైన వనమా వెంకటేశ్వరరావు పనితీరును సీఎం కేసీఆర్ గమనించి మరోసారి అవకాశం ఇచ్చారని, వనమాతోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, అప్పుడప్పుడు చుట్టపుచూపుగా వచ్చి వెళ్లేవారి వల్ల ఏమాత్రం లాభంలేదని పేర్కొన్నారు. ప్రతి ఇంటిముందు సీసీ రోడ్లు, డ్రైన్లు, పార్కులు, ఓపెన్‌జిమ్‌లు వచ్చాయని, రవాణా వ్యవస్థ మెరుగుపడిందని ఇవన్నీ వనమా కృషితోనే జరిగాయని చెప్పారు. అనేక సంక్షేమ ఫలాలు అందాలన్నా, ఈ ప్రాంతం సర్వతోముఖాభివృద్ధి జరగాలన్నా బీఆర్ఎస్‌తోనే సాధ్యమని, బీసీ నాయకుడైన వనమాను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. వివిధ వార్డుల్లో జరిగిన ప్రచారంలో చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, కౌన్సిలర్లు మోరె రూప, అఫ్జలున్నీషా బేగం, కూరపాటి విజయలక్ష్మి, బాలిశెట్టి సత్యభామ, సాహేరాబేగం, అజ్మీరా సుజాత, గుమ్మడెల్లి కళ్యాణి, మాదా సత్యవతి, వనచర్ల విమల, మాచర్ల రాజకుమారి, కొడగాని పరమేశ్, వేముల ప్రసాద్, బండి నర్సింహారావు, పల్లపు లక్ష్మణ్, అంబుల వేణుగోపాల్, యరమల శ్రీనివాసరెడ్డి, పాలోజు సత్యనారాయణచారి, బోయిన విజయ్‌కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహ్మద్ యూసుఫ్, కూరపాటి సుధాకర్ పిల్లి కుమార్, మాదా శ్రీరాములు, కోసున వాసు, అజ్మీరా పూర్ణ, సుందర్ రాజు, పిడుగు శ్రీను, ఎంఏ రజాక్, దుర్గ, మాచర్ల శ్రీనివాస్, స్థానికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న 25వ వార్డు కౌన్సిలర్ సాహేరాబేగం

ప్రచారం చేస్తున్న ఎంపీపీ, బీఆర్ఎస్ నాయకులు

ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పాల్వంచ : ఒడ్డుగూడెంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న మైనార్టీ నాయకులు

ఎన్‌కేనగర్‌లో ఇంటింటి ప్రచారం

చుంచుపల్లి, నవంబర్ 24 : మండలంలోని ఎన్‌కేనగర్ బదావత్‌తండా పంచాయతీలో వనమా వెంకటేశ్వరరావు కారు గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఎంపీపీ బదావత్ శాంతి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. కారు గుర్తుపై ఓటు వేయాలని ప్రజలను కోరారు.

బాబూక్యాంప్‌లో..

చుంచుపల్లి, నవంబర్ 24 : బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ చుంచుపల్లి మండలంలోని బాబూక్యాంప్ పంచాయతీలో 7, 8, 9వ వార్డుల్లో ఇంటింటి ప్రచారం చేశారు. సర్పంచ్ బాబూరావు, ఎంపీటీసీ కూసన వీరభద్రం పాల్గొని బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి కారు గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు సదానందం, సుబ్బారావు, ఎలక చందర్, హమీద్, జల్లి కిరణ్, కనుకుంట్ల రవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మైనార్టీ నాయకుల ప్రచారం

పాల్వంచ, నవంబర్ 24 : కొత్తగూడెం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావును గెలిపించాలని కోరుతూ శుక్రవారం పట్టణంలోని ఒడ్డుగూడెం ఏరియాలో ముస్లిం మైనార్టీ ఐదోవార్డు అధ్యక్షుడు మస్తాన్ ఖురేషి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి టీఆర్ఎస్ అభ్యర్థి కారు గుర్తుపై ఓట్లు వేయాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తేనే అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, అభివృద్ధి, సంక్షేమ పథకాలు అన్నివర్గాల ప్రజలకు అందాలంటే కేవలం సీఎం కేసీఆర్ వల్లనే సాధ్యమని అన్నారు. వనమాను అత్యధిక మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇద్దామని చెప్పారు. సంపత్, సమీర్, నవీన్, జమాల్ పాల్గొన్నారు.

పాల్వంచరూరల్ : తోగ్గూడెంలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ సరస్వతి

ఎంపీటీసీ బాబూరావు ఆధ్వర్యంలో..

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 24 : బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావును గెలిపించాలని కోరుతూ అశోక్‌నగర్ కాలనీ ఎంపీటీసీ బాబూరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం చేశారు. అశోక్‌నగర్, మామిడితోట ఏరియా, కొమరయ్య కాలనీల్లో ఇంటింటి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం చేశారు. ప్రచారంలో మధు, కుమారి, ఉమ, శైలజ, వసంత, భద్రమ్మ, రాణి పాల్గొన్నారు.

శ్రీనగర్ పంచాయతీలో..

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 24 : సీఎం కేసీఆర్, వనమా వెంకటేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీలో మేళతాళాలతో ఆటపాటలతో ఆనందోత్సాహాల నడుమ కారుకు జోరుగా ప్రచారం సాగుతోంది. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి జేవీఎస్ చౌదరి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోనేరు చిన్ని, జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు కొల్లు పద్మ, మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావు, శ్రీనగర్ సర్పంచ్ పూనెం నాగేశ్వరరావు, ఉప సర్పంచ్‌లగడపాటి రమేష్, సీనియర్ వార్డుమెంబర్, ఉర్దూఘర్ కమిటీ చైర్మన్ అన్వర్‌పాషా, సంపత్, కద్దీర్, సురేశ్, రమేశ్, రఘు, కిరణ్ పాల్గొని విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు.

గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం

పాల్వంచ రూరల్, నవంబర్ 24 : మండలంలోని గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రచారం జోరుగా సాగుతున్నది. కార్మికులు, చిరు వ్యాపారులు, కూలీలు ఎక్కువ నివసించే ప్రాంతాల్లో బీఆర్ఎస్ నాయకులు సాయంత్రం వేళల్లో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహిస్తున్నారు. తోగ్గూడెంలో ఒరిస్సా నుంచి వచ్చిన వారు రోజువారీ కూలీ పనులకు క్వారీలకు వెళ్తుంటారు. సాయంత్రం ఐదుగంటల తర్వాత పనులు ముగించుకుని ఇండ్లకు చేరుకుంటారు. ఆరుగంటల తర్వాత ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు అందించి బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలను వివరిస్తున్నారు. వనమాకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు. అదే విధంగా పాండురంగాపురం, సూరారం, కొత్త సూరారం, ఇల్లెందులపాడుతండా, పాండురంగాపురంతండా నుంచి అధికశాతం మంది కూలీ పనులకు పాల్వంచ వెళ్తుంటారు. చిరు వ్యాపారులు కూడా పాల్వంచలో వ్యాపారాలు ముగించుకుని ఇండ్లకు చేరుకుంటారు. వారు సాయంత్రం అందుబాటులో ఉంటున్నందున వైస్ ఎంపీపీ మార్గం గురవయ్య ఇతరులు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

లక్ష్మీదేవిపల్లి : ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎంపీటీసీ, నాయకులు

వనమాకే మా మద్దతు

మాలమహానాడు నాయకుడు పూల రవీందర్

సమావేశంలో మాట్లాడుతున్న పూల రవీందర్

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 24 : దళితులను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా గౌరవ ప్రదమైన స్థానాన్ని కల్పించిన ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో దళితులకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, వివిధ కార్పొరేషన్ చైర్మన్‌ల్లో 25 స్థానాలు కల్పించారని గుర్తుచేశారు. దళితుల జీవన స్థితిగతులను మార్చేందుకు దేశంలోనే ఎక్కడాలేనివిధంగా 'దళితబంధు'ను తీసుకొచ్చి రూ.10 లక్షలు అందించి ఉపాధి అవకాశాలను కల్పించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. 'దళితబంధు' పథకం వల్ల ప్రస్తుతం రాష్ట్రంలో ప్రతి దళిత కుటుంబం ఆర్థికంగా కొంత మెరుగుపడుతున్నదని, ఇప్పుడిప్పుడే ఒక్కో మెట్టు ఎక్కుతున్న తమకు అండగా ఉన్న బీఆర్ఎస్ సర్కార్‌ను కాపాడుకుంటామని స్పష్టంచేశారు. జిల్లాలో ఉన్న జనరల్ స్థానాన్ని బీసీ నాయకుడికి ఇచ్చారని, కాంగ్రెస్, సీపీఐ కూటమి తమ అగ్రవర్ణానికి ఇచ్చి తమపై పెత్తనం చేయాలని చూస్తున్నాయని మండిపడ్డారు. బీసీ నాయకుడైన బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావుకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని, ఆయనను గెలిపించుకునేందుకు తామంతా ప్రచారం చేస్తామని తెలిపారు. సీనియర్ నాయకుడైన వనమాతోనే ఈ ప్రాంతం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. టూరిస్టుల్లాగా వచ్చిపోయే నాయకులకు, ఎస్సీలంటే గిట్టని అగ్రవర్ణాల నాయకుడికి వత్తాసు పలికే దళితసంఘాల నాయకులకు ప్రజలే బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సమావేశంలో దళిత సంఘాల నాయకుడు రాసపల్లి రాజేంద్రప్రసాద్, జెట్టి మోహన్, కలకోటి ఐలయ్య, గుమ్మడి సాగర్, రవి, కల్పన, సునీత, కర్రి అపర్ణ, యూసుఫ్ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED
jobs Apply Now!
★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

INDUSIND BANK LTD.
COMMERCIAL VEHICLE FOR SALE
1). BAJAJ RE COMPACT LPG 4S, MODEL: 2018, TS04UC 6597. 2). APE AUTO DX BS VI, MODEL : 2022, TS04 UE 2126. 3). APE AUTO DX BS VI, MODEL: 2022, TS04 UE 1742
Cell:9959401146
Polas Juice Point Lane, ZP Centre, Beside's Sidhardh Hospitals, Khammam.

INDUSIND BANK LTD.
COMMERCIAL VEHICLE FOR SALE
1). TS28TB0587 BAJAJ RE CNG BS6-2022. 2). TS28TA7284 APE LDX BS6- 2021. 3). TS28TA9303 BAJAJ RE DIESEL BS6 - 2022. 4). TS28TA4268 TATA GOLD DIESEL BS6 - 2020. 5). TS28TA4407 APE LDX BS6- 2020
Cell:7337394783
H.No. 6-8-100, 2nd Floor, KNR Mansion, anesh Basthi, Kothagudem, Bhadradri Kothagudem Dist.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616